## కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో చెరువులు కుంటలు నింపాలి..



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-21(అక్షరం న్యూస్) ముస్తాబాద్ మండలంలో ఆవునూర్, తుర్కపల్లి, రామలక్షణపల్లె గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో చెరువులను కుంటలను కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో నింపాలని ఆవునూర్ చెరువు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం నీళు ఇచ్చిందని, ఎండాకాలంలో కూడా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని చెరువులు కుంటలు నీళ్లతో జలకళలాడాయని గుర్తు చేశారు.. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత ఆలోచనతో చెరువు లు కుంట లు నింపడం లేదని ఆరోపించారు, నీళ్లు లేక,వర్షాలు లేక రైతులు అల్లాడుతున్నారని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవునూర్ తుర్కపల్లి, రామలక్ష్మణపల్లె బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## కొడ్చిరా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు



మద్నూర్ /జులై 21(అక్షరం న్యూస్ -కామారెడ్డి )
మద్నూర్ మండలం కొడ్చిరా గ్రామంలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం తో ఇంటి నిర్మాణలు చేపట్టడం జరుగుతుంది. సోమవారం రోజున గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించి మోగ్గు వేయడం జరిగిందని మండల యుత్ అధ్యక్షుడు హన్మంత్ యాదవ్, మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్ తెలిపారు. యువ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల భాగంగా పేద వారికి స్వంత గృహ నిర్మాణం ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ డబుల్ బెడంరూమ్ లు మంజూరు కావడం తో లబ్ధిదారులు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కి పాటుడటం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లి కొడ్చిరా గ్రామ ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్, గ్రామస్తులు బోలెవార్ నాగనాథ్, చక్రధర్, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లక్కీ భాస్కర్ అనుకున్న విజయం సాధించలేదు

**నిర్మాత నాగవంశీ వెల్లడి**



విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 31న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్న నిర్మాత నాగవంశీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన గత చిత్రాల ఫ్లాప్‌ల గురించి ఓపెన్ అయ్యారు. నాగ వంశీ మాట్లాడుతూ.. ' 'లక్కీ భాస్కర్' సినిమాకు నేను ఊహించినంత వసూళ్లు రాలేదు. అలాగే 'గుంటూరు కారం'పై వచ్చిన ట్రోలింగ్ నాకు ఇంకా అర్థం కావడం లేదు. కానీ నేను తెలిసి చేసిన తప్పు 'రణరంగం'. శర్వానంద్ లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న సమయంలో వయసున్న పాత్ర చేయించడం అంత మంచిదేం కాదు అని బాబాయ్ గారు హెచ్చరించారు. అయినా మేము కొత్తగా ప్రయత్నించాలనుకున్నాం. అది వర్కౌట్ కాలేదు. కానీ అది పూర్తిగా ఫెయిల్ అయింది. బహుశా ఆ పాత్రను రవితేజ వంటి వాళ్లు చేసిన, హిట్ అయ్యేదేమో. అలాగే 'ఆదికేశవ' సినిమా విషయంలో కూడా పెద్ద తప్పు చేశా. రిపేర్ చేయాలని ప్రయత్నించిన కుదర్లేదు. ఈ రెండు సినిమాలు నా కెరీర్‌లో చాలా ఖరీదైన తప్పులుగా మిగిలిపోయాయి' అని ఆయన గుర్తు చేసుకున్నారు. తన తప్పులను నిస్సందేహంగా అంగీకరించి, తద్వారా భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్న నాగవంశీ మాటలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, సినీ వర్గాలు ఆయన నిజాయతీని మెచ్చుకుంటు-న్నారు.

# విద్యార్థులు క్రీడా పోటీల్లో రాణించాలి





- రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక.
- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జులై 21/ అక్షరం న్యూస్ - : విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో కూడా రాణించాలని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్, జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన సబ్ జూనియర్స్ బాలురు, బాలికల బాక్సింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ పోటీలను 15 విభాగాల్లో ఈ నెల 25,26,27వ తేదీల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు.బాలుర విభాగం నుండి ఆర్.గణేష్, ఆర్.ఉదయ్, ఎస్.కె.అసిమ్ ఆలీ, జెస్విత్, వి.సాయి కిరణ్, కె.అరుణ్ కృష్ణ,డి.హేమంత్, కె.మధు, కె.సోహిత్ చంద్ర, బాలికల విభాగంలో ఏ.ప్రవళిక, ఎం.హనిత్య శ్రీ,లోక్షిత, కె.శరణ్య,డి.సుప్రియ, కె.అమృత వర్షిణి, బి.కీర్తన లను ఎంపిక చేసినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ షమీ ఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివసుబ్రమణ్యం, కోచ్ జి.ఈశ్వర్, సహాయ కోచ్ బానోతు సాగర్ తదితరులు పాల్గొన్నారు.







# శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలి





- మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి .
- పిడుగుపాటు వల్ల మరణించిన మేకల యజమాని శ్రీను కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్ / 21 జూలై/ అక్షరం న్యూస్ : సుజాతనగర్ మండలం లో జామాయిల్ తోట వద్ద స్థానిక సిపిఎం నాయకుడైన కేసు పాక శ్రీను కు చెందిన 15 మేకలు పిడుగుపాటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా ప్రతినిధిని బృందం సంఘటన స్థలానికి వెళ్లి మేకలు మరణించిన స్థలానికి పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసు పాక శ్రీనివాస్ కుటుంబానికి ఆధారంగా నిలిచిన మేకల అకాల మరణం పట్ల తీవ్ర దిబ్బంతిని వ్యక్తం చేశారు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు వెంటనే ప్రభుత్వం స్పందించి పిడుగుపాటు తో మరణించడం వల్ల శ్రీను కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్రే చెల్లించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రకృతి వైపరీత్యాలు నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు సహజంగా చోటు చేసుకుంటారని ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలన చేసి శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్ లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ వీర్ల రమేష్ , సిపిఎం సుజాతనగర్ మండల నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



ఓదెల /పెద్దపల్లి జులై 21 (అక్షరం న్యూస్) పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామంలో జీవితంపై విరక్తి చెంది గుర్తుతెలియని పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకునే సంఘటన చోటు చేసుకున్న స్థానిక ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఓదెల గ్రామానికి చెందిన ఆయిలు శ్రీనివాస్ గౌడ్ 48 సంవత్సరాలు తీవ్రమైన చేదు పేగులో నొప్పి భరించలేక నిన్న 20 జూలై 2025 రోజున ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో క్రిమిసంహారక గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి ఎంజీఎం ఆసుపత్రికి చికిత్స గురించి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించినాడని మృతుడి కుమారుడు రవితేజ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కిషన్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609